# పల్లెకి పోదాం!!

**రేణుక అయోల**

మా బావమరిది కూతురి పెళ్ళి హాయిగా ఉన్న ఊళ్లో పెట్టుకున్నాడా? పల్లెటూరిలో చెయ్యాలంటూ మా మామగారి ఊర్లో పెట్టుకున్నాడు అదో శుద్ధ పల్లెటూరు. చేతిలో నవల చదువుదామని కాని ఆలోచనలు నవలని ముందుకి సాగనివ్వలేదు.

ఇంతలో మా ఆవిడ గొంతు కంపెనీ 'సైరన్‌లా...' "ఓ సారి ఇలా వస్తారూ?" అంటూ. ఏమిటి అన్నట్లు చూసిన విశ్వాన్ని చూస్తూ కస్సుమంది, "ఆ నవల, నేను ఎక్కడికి వెళ్లము, ప్రయాణానికి అన్నీ సిద్ధం చేశాను వెళ్లి ఆటో పట్టుకురండి, ఆఖరి క్షణంలో ఏది మరచిపోయిన కేకలు వేస్తారు" అంది.


చేతిలో నవల పక్కన పెట్టాడు విశ్వం దాన్ని ఎలాగూ చదవటం లేదు. సాయంకాలం అయిదు గంటలకే ట్రెయిను. టైము చూశాడు, నాలుగున్నర కావొస్తోంది. బద్ధకంగా ఒళ్లు విరుచుకుని, "ఇప్పుడు బయలుదేరకపోతే ఈ మహానగరంలో ట్రాఫిక్‌ని ఛేదించుకుని రైలు టైముకి అందుకోలేము. అయినా ఇంత తక్కువ వ్యవధిలో అర్జంటుగా పెళ్లి పెట్టుకున్నాడు మీ తమ్ముడు, ఫోన్ల మీదే పెళ్లి పిలుపులన్నీ, అయినా ఆ పల్లెటూరిలో పెళ్లి ఏమిటి? చాదస్తం కాకపోతే, అది కాకుండా, ఈ మధ్య చూస్తున్నాను అమెరికా వెళ్లి రాగానే పల్లెటూళ్ల మీద ఎక్కడలేని అభిమానం ప్రేమ పుట్టుకొస్తున్నాయి. అయినా వాడికి జ్ఞానం ఎలాగూ లేదు. పెద్దదానివి నువ్వు చెప్పొద్దూ. అంత దూరం ఏం వెడతాము? పైగా వాతావరణం కూడా మబ్బుమబ్బుగా ఉంది, విశాఖపట్టణం దాక దర్జాగా వెళతాము, అక్కడ నుంచే తిప్పలు, పార్వతీపురం దాక ఓ బస్సు, అక్కడ నుంచి మరొకటి, పద, నీ అలంకరణ పూర్తి అయిందా? నాదేముంది ఓ పేంటు, చొక్కా తగిలించుకుంటేసరి!!" అన్నాడు.

ఆ ఉపోద్ఘాతమంతా వింటూనే, "నేను అంతా రడీగా సర్ది ఉంచాను. మీరు వెళ్లి ఆటో పట్టుకురావడమే" అంది రామలక్ష్మి.

"సరే" అంటూ చెప్పులు తొడుక్కుని, ఆటో కోసం వీధిలోకి వెళుతూ టీపాయి మీద వున్న నవలని చేత్తో పట్టుకుని బయలుదేరాడు విశ్వం.

అది చూసి 'ఆటో తేవడానికి కూడా చేతిలో నవల ఉండాలా? మరీ బడాయి కాకపోతే' అనుకుంది.

మాది పార్వతీపురం చుట్టుపక్కల ఉన్న పల్లెటూళ్లలో ఒకటి, పల్లెటూరి అమ్మాయి అయితే పనిపాటలు బాగా వస్తాయని మా అత్తగారు నన్ను మరి ఏరి కోరి చేసుకున్నారు. ఈయన గారిది మహాపట్టణం. హైదరాబాద్‌లో పెరుగటం, చదువు అంతాను. అందుకే నన్ను, మా వాళ్లని చూశాక మహాచులకన. పెళ్లి అయిన దగ్గర నుంచి ఇదే ధోరణి. కొత్తలో చాలా బాధ పడేది ఇప్పుడు అలవాటైపోయింది.



ఎప్పుడు ఇదే తంతు ప్రయాణం ముందు దాక కొంపలు మునిగిపోతున్నట్లు, అప్పటిదాకా ఏ నవలో పేపరో చదవడం, అన్ని సర్దావా అంటూ అందరినీ హడావిడి పెట్టడం, పైగా పుస్తకాలు చదివే అలవాటు తనకొకడికే ఉన్నట్లు, మిగిలిన వాళ్లంతా పనీపాటూ లేకుండా గాలికి తిరిగేవాళ్లన్నట్లు అభిప్రాయం వ్యక్తపరుస్తారు. ఆఖరి నిమిషంలో హడావుడి చేస్తూ, నన్ను నాలుగు చివాట్లు పెట్టి ఆయాసపడి పోతారు, పిల్లలు కూడా, అతని నోటి దురుసుతనానికి ఆమడ దూరంలో ఉంటారు, అమ్మా అమ్మా అంటూ నా చుట్టూ తిరుగుతారు. దానికి కూడా ఈయనకి కోపమే!

ఆటో ఆగిన శబ్దం అయింది, గుమ్మంలో నుంచే 'రామం, రామం, తయారుగా వున్నవా, ఇంకా అలాగే కూర్చున్నావేం? ఇన్నేళ్లు వచ్చాయి ఎందుకూ టైముకి చక్కగా తెమలడం రాదు."

"అన్ని సిద్ధంగా వున్నాయి. మీ కోసం ఎదురు చూస్తూ ఇలా కూర్చున్నాను పదండి. తలుపులు వేసి తాళం పెట్టివస్తాను" అంది రామలక్ష్మి...

"పద!"

తొందరగా ఆటోలో సామాన్లు వేసి బయలుదేరారు. "అసలు పెళ్లికి రావడం మానుకుందును. అయినా నేను రాలేదనుకో, అదుగో బావగారికి పుస్తకాల మీద వున్న ప్రేమ నా మీద లేదు. పైగా పెద్ద ఆఫీసరునన్న గర్వం అంటూ ముఖం మీదే నవ్వుతూ అనేస్తాడు. ఎన్ని మంచి మంచి పుస్తకాలు వున్నాయి చదవడానికి, ఏయ్ రామా, నువ్వెప్పుడైన ఒక పుస్తకం చదివావా? కనీసం న్యూస్ పేపర్లనో ఎంత సేపూ ఏం నగలు వేసుకుందాం, ఎలా ముస్తాబు అవుదాం, అన్న ధ్యాసే గాని... ఆ టి.వి. పెట్టుకుని కూర్చుంటావు, ఏముంది ఆ టి.వి.లో ఏడుపుగొట్టు సీరియళ్లు విజ్ఞానం తెస్తాయా పాడా?" ఇలా విశ్వం ధోరణి సాగిపోతూ వుంది.

"పెళ్లి అయిన కొత్తల్లో విశ్వం మంచి మంచి పుస్తకాలు చదవడం, వాటి మీద చర్చలు, విమర్శలు, అప్పుడప్పుడు తాను కూడా చాలా మంచి పుస్తకాలు చదవడం జరిగేది, రానురాను పిల్లలు పుట్టడం, సంసారం బాధ్యతలు పెరగడం, దీనితో పూర్తిగా చదవడానికి దూరం అయిపోయింది. ఇప్పుడు ఆ ఓపిక లేదు. టి.వి. ముందు కూర్చుని ఏదో సీరియల్ వస్తుంది, దాన్ని చూడడం అలవాటు అయిపోయింది. బాగుంటాయని కాదు, అదో కాలక్షేపం. ఇది ఈయన గారికి అర్థం కాదు, పుస్తకాలు చదువు అని గొడవ. ఆయన చదువుతున్నారుగా చాలదూ, అందర్నీ చదవండి అంటూ చంపడం ఎందుకూ? అనుకుంది రామలక్ష్మి ఇప్పుడే కాదు చాలా సార్లు ఇలాగే అనుకునేది.

"కొందరితో వాళ్ల గొప్పలు చెప్పుకోవాలంటే ఇవతలవాళ్లని దుయ్యబట్టాలి, అందులో అందెవేసిన చెయ్యి విశ్వానిది. అందరిమీద అనుమానం. ఎవరినీ నమ్మడు, అంతా పుస్తకజ్ఞానం.. తాను కాబట్టి ఇంత విజ్ఞానాన్ని సంపాదించాడు అనుకుంటాడు. అతని దృష్టిలో పుస్తకాలు చదవని వాళ్లు, అక్షరాలు రాని దద్దమ్మలని అభిప్రాయం.

ఇంతలో స్టేషనుకు వచ్చి ఆగింది ఆటో, వాతావరణం అంతా మబ్బుగా ఉంది. రైలు రావడానికి ఇంకా కొద్ది నిమిషాలు టైం ఉంది.

"ముహూర్తం ఎన్ని గంటలకు, చూశావా?" అన్నాడు రామాన్ని తీక్షణంగా చూస్తూ విశ్వం.

"మా తమ్ముడు రవి ఫోనులో అంతా వివరంగా చెప్పాడుగా, రాత్రి 2.30 నిమిషాలకి. తెల్లవారి పోతుంది పెళ్లి అయేసరికి, అయినా శుభలేఖ వచ్చిందిగా మళ్లీ నన్నెందుకు అడుగుతున్నారూ?"

"ఏమోలే ఇప్పుడే అనుకున్నాను."


మరీ దురహంకారం కాకపోతే వొళ్లు మండిపోయింది. "ఏమిటి ఈమధ్య

పెళ్లిళ్లు స్టేషనులో కూడా చేస్తున్నారు" అంది రామాయం.

"మరి అన్ని నగలు దిగేసుకుని బయలుదేరావ్, అందరి కళ్లు నీ మీదే. ధగా ధగా మెరిసిపోతున్నావుగా?" వ్యంగ్యంగా నవ్వుతూ అన్నాడు విశ్వం.

ఇంకో విషయం నగలు, అలంకరణ అంటే అసలు పడదు విశ్వానికి... ఇంగ్లీషు దొరసానుల్లా చాలా సింపుల్‌గా ఉండాలట. ఎందుకూ అలా ఉండ డం? ఇంగ్లీషు నవలలు చదివి ఇలా అయిపోయారు. ఆ ఇంగ్లీషు వాళ్ల మొహాల్లో కళా, కాంతా?! నగలు, బొట్టు, కాటుక లేకుండా బోడిగా ఏం బాగుంటారు? మొగకి ఆడకి తేడా లేకుండా! ఏమిటో ఈయనగారికి అంత మోజు, అయిన తాను మాత్రం ఏమంత నగలు దిగేసుకుందనీ, ఓ జిగినీ, నల్లపూసలు, పలకసరులు, ఆరు జతల గాజులు, దీనికే ఇంత వెటకారం, మా అత్త కూతురు రాజ్యాన్ని చూపిస్తాను. రోజూ వడ్డాణం పెట్టుకుని తిరు గుతుంది. ఆవిడని చూస్తే ఈయనగారికి బంగారం మీద వున్న ద్వేషం అంతా ఎగిరిపోతుంది అనుకుంది. ఘాటుగా సమాధానం చెబుదామను కుంటుండగానే రైలు ప్లాట్‌ఫారం మీదకి వచ్చింది.

పొద్దున్నే 6 గంటలకి చేరుకోవలసిన రైలు విశాఖపట్టణం వచ్చేసరికి 10 గంటలు అయిపోయింది. అక్కడ నుంచి బస్సు పట్టుకుని పార్వతీ పురం వెళ్లాలి. కాని వాతావరణంలో హఠాత్తుగా మార్పు, ఈదురుగాలులు, వాన మొదలయ్యాయి. ఇప్పుడు బస్ స్టాండుకు వెళ్లే కన్నా, పార్వతీపురం వెళ్లే ప్యాసింజరు ఎక్కడం నయం. కాని అది ఎప్పుడు చేరుతుందో తెలియదు. అయినా మరో దారి లేక అదే ఎక్కాము. పార్వతీపురం స్టేషను చేరేసరికి రాత్రి ఏడుగంటలు అయింది. స్టేషనులో దిగేటప్పటికే వాన ఉద్ధృతంగా కురు స్తోంది, భూమినీ, ఆకాశాన్నీ ఏకం చేస్తూ.



రైలు దిగి సామానులు పట్టుకుని గబగబ స్టేషనులోకి పరుగెత్తారు. స్టేషన్ అంతా గందరగోళంగా ఉంది. వాన వల్ల వెళ్లవలసినవాళ్లు కూడా ఆగిపో యారు, ఎక్కడా నిల్చోడానికి కూడా చోటు లేదు... ఎలాగో అలాగ ఓ మూల చోటు చేసుకుని నిలబడ్డారు ఇద్దరూ.

ఇంక ఇక్కడ నుంచి ఊరు చేరుకోవడం ఎలా, ఇక్కడ నుంచి ఆ ఊరు వెళ్లాలి అంటూ ఎలా లేదన్నా గంటన్నర టైం పడుతుంది.

"చూశావా ఈ వాన, ఎలా వెళతాం? అయిన మీ తమ్ముడికి బుద్ధి లేదు, ఇంత వానలో ఎలా వస్తామనుకున్నాడు, కారు అయినా స్టేషనుకి పంపిం చొద్దు?! అందుకే చిలక్కి చెప్పినట్లు చెప్పాను. హైదరాబాద్‌లో పెళ్లి పెట్టుకో మని, వింటేనా? పల్లెటూరు, సంప్రదాయం అంటూ వేలాడుతున్నాడు! వాడు ఎలాగా పల్లెటూరిలో వుంటున్నాడు సరే! మన అందరం లేం హాయిగా? హైదరాబాద్‌లో పెళ్లి అంటే అందరం సహాయం చెయ్యమూ, పోని ఏదోలా వెళదాం అంటూ నువ్వేమో బండెడు నగలు దిగేసుకు న్నావ్..."

"చూడండి నేను నగలు దిగవేసుకున్నా, తీసేసినా వాన వానే. నా నగల వల్ల వాన రాలేదు కదా! వాతావరణం ఎప్పుడు ఎలా మారుతుందో ఎవరికి తెలుసు?" అంది రామాయం.

"అదిగో ఆ వెటకారాలే వద్దూ, ఎందుకు తెలియదు. పేపర్లలోనూ న్యూసులోనూ చెబుతూనే ఉన్నారుగా, బంగాళాఖాతంలో అల్పపీడనం అని. అయినా నువ్వు ఏదైనా చదువుతేనా, న్యూసు చూస్తేనా? ఎంతసేపూ ఆ దిక్కుమాలిన సీరియల్స్ చూస్తూ వుంటావు" ఇంతలో అటుగా వచ్చిన టి.సి.ని అడిగాడు విశ్వం, "ఇక్కడ గెస్టు హౌస్ లాంటివి ఏమైనా వున్నాయా?" అంటూ.

"ఈ స్టేషనుకి అలాంటి సదుపాయాలు వుండవండి, మీరు రిక్షా కట్టించు కుని టవునులోకి వెళ్లాలి, ఈ వానకి టవున్లో చాలా చోట్ల నీళ్లు నిలిచిపో యాయి. రిక్షావోళ్లు కూడా రారు" అంటూ వెళ్లిపోయాడు.

ఇంతలో లైట్లు పోయాయి. బయట హోరున వాన, మనసుకి ఎంత సర్ది చెప్పుకున్నా భయం వేసింది రామయంకు. ఇప్పుడీ చీకట్లో నగలన్నీ మూట కట్టనా! కట్టి ఎక్కడ పెట్టనూ? సూట్ కేస్ ఎందుకూ బరువు దండుగా అంటూ చెరో ఎయిర్ బ్యాగు వేసుకుని వచ్చాము. ఒక వేళ ఇక్కడా రాత్రంతా పడుకోవలసి వస్తే? భగవంతుడా నువ్వే దిక్కు అనుకుంది!

ఇంతలో లైట్లు వచ్చాయి, వాన జోరు కొద్దిగా తగ్గింది. "అమ్మగారు బాగున్నారా?" అంటూ మా ఇంట్లో పని చేసిన కంబాలి వీరిగాడు పలక రించాడు. "తమ్ముడి గారి ఇంటికి పెళ్లికొచ్చారా?"

"అవునురా, ఎలా వెళ్లడం?"

"బస్సులు కూడా లేవమ్మగారు. తోటపల్లి బ్రిడ్జి దగ్గర నాగావళి నది బ్రిడ్జి మీద నుంచి పారుతోంది. వరద తగ్గేవరకూ. బస్సులు, టాక్సీలు ఆపే శారు. తెల్లారితే గాని బయలుదేరవ్. స్టేషనులో దిగుతుండగా మిమ్మల్ని చూశానమ్మగారు. ఇంటికెళ్లి బండి కట్టుకుని వచ్చేసరికే ఆలస్యం అయింది. పదండమ్మా నా బండిలో దింపేస్తాను. అడ్డదోవన వెళ్లిపోవచ్చు" అన్నాడు.

"వెళదామా?" అని అడుగుదామని విశ్వం కోసం చూసింది. రామాయం. పక్కన ఉండవలసిన పెద్దమనిషి ఎవరితోనో మాట్లాడుతూ కనిపిం చారు.

"ఇదిగో రామాయం, ఇలా రా!" అంటూ పిలి చాడు. "నా స్నేహితుడు" అంటూ పరిచయం చేశారు, ఎదురుగా ఉన్న అతనికి. "మా బావమరిది పెళ్లికి వెళ్లాలి. నువ్వు కారు తెచ్చానన్నావుగా మమ్మల్ని దింపేయకూడదూ?" అన్నారు అతనితో.

అతను ఇబ్బందిగా చూస్తూ... "కారులో జాగా లేదు. ఏమీ అనుకోకు" అంటూ, మరో మాటకి అవకాశం ఇవ్వకుండా వెళ్లిపోయాడు.

"రండమ్మగారు, బయలు దేరుదాము. మళ్లీ ఆలస్యం అయితే, మరీ పొద్దు పోతుంది" అంటూ నా చేతిలో వున్న బ్యాగులు తీసుకున్నాడు వీరిగాడు.

వెళదామా అన్నట్లు చూసింది విశ్వం వైపు.

"ఏమిటి ఎడ్లబండిలోనా? ఆఖరికి ఇలా తగలడింది, మన ప్రయాణం! పద బతికి ఉంటే మీ ఇంటికి వెళదాం. వెధవ పల్లెటూరు సంత!" అంటూ గొణుక్కుంటూ విసుక్కుంటూ బండి ఎక్కాడు.

ఎక్కారు కదా అదే పదివేలు, లేకపోతే ఈయనగారి నస భరిస్తూ రాత్రంతా స్టేషనులో, అమ్మో తలచుకుంటేనే భయం వేస్తోంది. 'హరర్ సినిమాలా' అనుకుంది రామాయం బండిలో కూర్చుంటూ.

ఎడ్ల బండి రోడ్డు ఎక్కింది. వాన బాగా తగ్గిపోయింది, చల్లటి గాలులు వీస్తున్నాయి. గాలికి చిన్న చిన్న చినుకులు తుంపర్లలా పడుతు న్నాయి. చిన్నగా మోగుతున్న మువ్వల చప్పుడు, ఎద్దుల మెడలో కట్టినవి ప్రయాణానికి ఆహ్లాదకర మైన వాతావరణానికి తోడుగా లయగా మోగుతున్నాయి. ఎన్నాళ్ల యిందో, ఇలా బండిలో కూర్చుని, చిన్ననాటి జ్ఞాపకాలు కదిలి చాలా హాయిగా అనిపించింది. "పల్లెకి పోదాం పారుని చూద్దాం చెలో చెలో" అన్న పాట గుర్తుకి వచ్చింది.


## త్వరలో కథల పోటీ ఫలితాలు

'కథాసరిత్సాగరమథనం' పేరుతో ఎ.వి.కె.ఎఫ్. (అమెరికా) - ఆదివారం ఆంధ్రప్రభ సంయుక్తంగా నిర్వహించిన దీపావళి కథల పోటీకి విశేషమైన అనూహ్యస్పందన లభించింది. "కలం పట్టండి! కథ వ్రాయండి!" అంటూ ఇచ్చిన పిలుపునకు కథారచ యితలు ఉత్సాహంగా స్పందించారు. కథల సంఖ్య ఎక్కువగా ఉండడాన, కథల పరిశీలనలో ఒకింత జాప్యం తప్పలేదు. ప్రసిద్ధ కథకులతో కూడిన న్యాయనిర్ణేతల బృందం, కథలను పరిశీలి స్తోంది. ఈ దృష్ట్యా పోటీ ఫలితాలు 19-11-2006 ఆదివారం ఆంధ్రప్రభ సంచికలో ప్రచురితం అవుతాయి. బహుమతి ప్రదానో త్సవసభ వివరాలను కూడా అదే సంచికలో అందిస్తాము.

- ఎడిటర్

# జ్యోతిర్మయం వాఙ్మయం

జ్యోతిశ్శాస్త్రానికి, సాహిత్యానికి ఉన్న సంబంధాలను పరిశోధన చేసి సాహిత్యానికి మూలం జ్యోతిషమే అని పరిశోధనాఫలితాన్నిసిద్ధాంతవ్యాసరూపంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సమర్పించిన సిద్ధాంతగ్రంథమిది. సాహిత్య-జ్యోతిష అనుబంధాల పైన, ఉస్మానియా విశ్వవిద్యాలయంలోనూ మొదటిసారిగా జ్యోతిశ్శాస్త్రం పై జరిగిన పరిశోధన ఇది. ప్రాచీనాంధ్రసాహిత్యంలో జ్యోతిష విజ్ఞానం అనే ఈ పరిశోధనతో డాక్టరేట్ తెచ్చుకున్న డా: సాగి కమలాకరశర్మ గారి సిద్ధాంతగ్రంథమే జ్యోతిర్మయవాఙ్మయం. ప్రపంచ వాఙ్మయానికి మూలం ఆకాశం లోని జ్యోతిస్సుల ఆకృతులు, వాటి నామాలు, కాలస్వరూపం లోని విశేషాలే అని ఈ గ్రంథం ప్రత్యేకంగా తెలియజేస్తుంది.



**జ్యోతిర్మయం వాఙ్మయం**
**రచన:**
**డా:సాగి కమలాకర శర్మ**
**సైజు:1/8 డెమ్మీ,**
**రూ.200/– , పేజీలు: 251.**
**ప్రతులకు:**
**మనోహరి,3—4—245/1,**
**లింగంపల్లి,కాచిగూడ,**
**హైద్రాబాద్ —27.**

ఆద్యంతం జ్యోతిషవిజ్ఞానాన్ని తెలియజేస్తూ సాగిన ఈ పరిశోధనగ్రంథం, జ్యోతిర్దర్శనం, వైదిక సాహిత్యంలో జ్యోతిష విజ్ఞానం, జ్యోతిర్మండలస్వరూపాలు, ప్రాచీనాంధ్రసాహిత్యం లో జ్యోతిషవిజ్ఞానం, జ్యోతిర్మయం వాఙ్మయం అనే ఐదు అధ్యాయాలుగా వింగడించబడింది. ఆంధ్రభాషా భూషణ, జ్యోతిషప్రవీణ, జ్యోతిషవిశారద, జ్యోతిషమనీషి, దైవజ్ఞరత్న వంటి బిరుదులున్నాయి గ్రంథరచయిత, డా: సాగి కమలాకరశర్మగారికి. ఆఖరి అధ్యాయంలో రచయిత కొన్ని ముఖ్యనక్షత్రాల తాలూకు వాటి నిర్మాణాలను చిత్రాల ద్వారా ప్రదర్శించిన విధానం, గ్రంథౌన్నత్యాన్ని ఇనుమడింపజేసేదిగా వుంది. 75 చిత్రాలు వారు ప్రదర్శించారు. ఈ గ్రంథాంతంలో రచయిత రాశుల భ్రమణాలను కూడా చిత్రాల ద్వారా చూపిన విధానం ఒకింత ఆలోచంప జేసేదిగా వుంది.

ఈ గ్రంథంలో విషయపరంగా, జ్యోతిర్విజ్ఞానంపై కొందరి విశ్వాసం, మరి కొందరి మూఢ నమ్మకం , ఇంకొందరి ఆరాధనా భావం, చాలా తక్కువ మందిదైతే శాస్త్రీయవిజ్ఞానం, చాలా ఎక్కువ మందికైతే అది ఓ కొరక రాని కొయ్య లాంటి బ్రహ్మ పదార్థంగా భావంచగల ఆలోచన. అయితే ఈ గ్రంథరచన ద్వారా కమలాకర శర్మ గారు ఇన్ని వైవిద్ధ్యాల మధ్య సమన్వయం సాధించే వాస్తవిక దృక్పథంతో కూడిన పరిశోధన సలిపి, ఉత్తమఫలితాన్ని సాధించారని చెప్పవచ్చును. ముఖ్యంగా తనకున్న జ్యోతిషశాస్త్రపరిజ్ఞానంతో రచయిత, పురాణగాథలను ప్రతీకలుగా వివరిస్తున్న అనేక సందర్భాలు జనామోదంగా నిలుస్తాయి. అన్నింటి కంటే ముందు చెప్పదగిన అంశం మరొకటున్నది. అదేమంటే జ్యోతిశ్శాస్త్రం వేదాంగాలలో ప్రత్యేకంగా అధ్యయనం చేయదగిన శాస్త్రం. విశేషించి చెప్పాలన్నా కూడా ఇది కాలము యొక్క శుభాశుభాలను సూచిస్తూ వానికి అనుగుణంగా జీవితాన్ని మలుచుకోవడానికి నిర్దేశించబడిన సూత్రాలతో కూడుకున్న విశేషమైన శాస్త్రం జ్యోతిషం అన్న యథార్థం విస్మరంచలేరెవ్వరూ.

ఈశ్వరాంకితమైన ఈ గ్రంథం లో ఎన్నో అమూల్యమైన అంశాలు వివరించబడ్డాయి. అంతా జ్యోతిషం అనగానే ఫలితభాగాన్ని గురించే ఆలోచించేవాళ్లు ఎక్కువ. కానీ శర్మగారి పరిశీలన, పరిశోధన ద్వారా వేరు వేరుగా గాథలు, దైవరూపాలు అన్నీ ఆకాశంలో గల నక్షత్రాల రూపాలే అన్న అంశాన్ని నొక్కి వక్కాణించే ప్రయత్నం చేశారు. ఆద్యంతం ఈ గ్రంథం చదివినట్లయితే, మన పైన నక్షత్రాల మండలాలు ఇన్ని ఉన్నాయా అనే ఆశ్చర్యం కలుగక మానదు. తిథి, తేదీ, ప్రామాణికత వంటి శీర్షికల ద్వారా గ్రంథరచయిత ఏ ప్రపంచనాగరికత లోనూ లేనటువంటి కాలవ్యవస్థలోని హేతుబద్ధత, ప్రత్యక్ష ప్రమాణవైశిష్ట్యం గురించి, అవన్నీ కూడా భారతీయకాలగణనలో ఉన్నాయన్న విషయాన్ని ధ్రువీకరిస్తూ చెప్పిన అంశాలు నమ్మదగినవిగా దృగ్గోచరాలౌతాయి.

ఇలా చెప్పుకుంటూ పోతే ఈ గ్రంథం గురించి ఎంతైనా చెప్పవచ్చు. జ్యోతిర్మయం వాఙ్మయం అనే గ్రంథం ఆకారంలోనూ, విషయంలోనూ బరువైనదేనని చెప్పొచ్చు. సాగివారి రచన భారతీయుల ఆలోచనాస్రవంతికి అద్దం పట్టగల విశిష్టరచన.

**-డా|| మంతెన**

---

బస్సుల రాక పోక లేదేమో, రోడ్డంతా నిర్మానుష్యంగా ఉంది.

"ఏమేవ్! వీడు నమ్మకమైన వాడేనంటావా?" చీకట్లో చూస్తూ అడిగాడు విశ్వం.

ఇంతలో. స్టేషనులో కనిపించిన స్నేహితుడి కారు, అన్ని వాహనాలతోపాటుగా, రోడ్డు మీద మధ్యలో ఇరుక్కుపోయింది. అప్పుడు చూశాను కారులో ఉన్నది ఇద్దరు మనుషులే. ఉన్నది ఇద్దరే అయినా, వాళ్ల మనసులు చాలా ఇరుకు, అందుకే కారులో జాగా లేదు అన్నారు. "అన్నీ మన మంచికే, వాళ్ల కారులో వెళితే పెళ్లికి అందుకోలేము. ఆపదలో ఆదుకున్నాడు మా కంబారి వీరిగాడు. మరి మీ స్నేహితుడో అనాలనుకుంది. రామాయం కాని అనలేదు. చూశారుగా స్నేహితుడి కారు ఏ పరిస్థితుల్లో ఉందో...

మరో రెండు గంటలకి, పెళ్లివారి ఇంట్లో వున్నాము. "వచ్చారా, అందరం కంగారు పడుతున్నాము ఎలా వస్తారా అని" అంటూ ఎదురు వచ్చాడు తమ్ముడు. "బావగారూ, ఏమీ అనుకోకండి. కారు డ్రైవరు అంతా సిద్ధం చేశారు. కాని బ్రిడ్జి మీద నుంచి ఏ వాహనం పోనివ్వటం లేదని తెలిసింది. వీరిగాడు ఫోను చేశాడు మీరు కనిపించారని. తాను ఎలాగో అలాగా దింపుతానని" అంటూ బావగారికి క్షమాపణ చెబుతూ లోపలికి తీసుకువెళ్లాడు.

"తమ్ముడూ, వీరిగాడు గాని మమ్మల్ని చూడకపోయి ఉంటే, ఇన్ని నగలు వేసుకున్నానని. మీ బావగారు నన్ను దారి పొడుగునా నంజుకు తిన్నారనుకో, వాడికి ఎంత ఇవ్వాలిరా బండి కట్టినందుకూ?" అని అడిగింది రామయం.

"ఏమీ ఇవ్వక్కరలేదక్కాఐ వాళ్లకి కావలసింది మనుషులు, అభిమానాలు, డబ్బు కాదు. ముందు నువ్వు లోపలికి పద!"

వేడి వేడి కాఫీ తాగుతా ఫరవాలేదు మీ బండి వాడు నమ్మకమైన వాడే లేకపోతే మీ అక్క చేసుకున్న ముస్తాబుకి, దొంగవాడు హాయిగా ఓ సంవత్సరం కాలం దర్జాగా గడిపేవాడు మీ అక్క నగలు పట్టుకెళ్లు అంటూ తనజోకుకి తానే నవ్వుకుంటూ... వాడికో అయిదు రూపాయలు ఇద్దామనుకున్నాను.అయినా మీ ఇంట్లో ధాన్యాలు అవి పట్టుకెళతారుగా అందుకని ఊరుకున్నాను అన్నాడు విశ్వం...

వాడు మాదగ్గర పనిమానేసి చాలా ఏళ్లు అయింది. ఇప్పుడు వాడు ఒక రైతు...

"అంతే మనిషి డాబు దర్పంతోనే ఆత్మీయత, అనురాగం ఉందనుకోవడం పొరపాటు. కారులో వెళుతున్నది ఇద్దరు మనుషులే, మరో, ఇద్దర్ని వానలో సహాయంచేస్తూ, వెళుతున్న దారిలో దింపడానికి వాళ్లకి బలువనిపించింది.

ఎప్పుడో ఇంట్లో కంబారిగా పనిచేసిన వీరిగాడు మమ్మల్ని చూసి ఇంటికెళ్లి బండి కట్టుకుని తెచ్చి భద్రంగా దింపారు...

వెధవ పల్లెటూరు అంటు విసుక్కున్న ఈయనగారు గమనించాలి. గమనించక పోయినా నష్టంలేదు. మానవత్వం, మంచితనం దానంతట అదే పరిమళిస్తుంది. ●